క్లుప్తంగా

ఆర్డీఓ కార్యాలయ డీఏఓగా రాజేందర్‌రెడ్డి



బాధ్యతలు స్వీకరిస్తున్న రాజేందర్‌రెడ్డి

హుజూర్‌నగర్ : రెవెన్యూ శాఖ హుజూర్‌నగర్ డివిజనల్ కార్యాలయ డీఏఓ ఎన్.రాజేందర్ రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ డీఏఓగా పని చేస్తున్న ఆయన బదిలీపై హుజూర్‌నగర్ డీఏఓగా వచ్చారు. ఇక్కడ డీఏఓగా పనిచేస్తున్న కాశీనారాయణ మే 31న రిటైర్డు అయ్యారు. అప్పటి నుంచి డీటీ లావణ్య ఇన్‌చార్జ్ డీఏఓగా వ్యవహరించారు. ఇటీవల ఆమె కూడా ఎన్నికల డీటీగా సూర్యాపేటకు బదిలీ అయ్యారు. కాగా, డీఏఓగా బాధ్యతలు చేపట్టిన రాజేందర్‌రెడ్డికి డీటీ చల్లా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ ఎం.అప్పారావు, నాగేశ్వర రావు, సిబ్బంది స్వాగతం పలికారు.

ఫాగింగ్ మిషన్ అందజేత



పంచాయతీ కార్యదర్శి నాగేంద్రబాబుకు ఫాగింగ్ మిషన్ అందజేస్తున్న సైదిరెడ్డి

గరిడేపల్లి : మండలంలోని ఎల్బీనగర్‌లో దోమల వ్యాప్తితో ప్రజలు విషజ్వరాల బారిన పడ్డారు. దీంతో గ్రామానికి చెందిన బోధ సైదిరెడ్డి సొంత నగదుతో దోమల నివారణకు ఫాగింగ్ మిషన్‌ను గ్రామ కార్యదర్శి బొలిశెట్టి నాగేంద్రబాబుకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నలబోలు సక్కుభాయమ్మ, నారాయణరెడ్డి, అన్నె మోహన్‌రావు, మాజీ ఎంపీటీసీ తాటికొండ భూపాల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, వీరారెడ్డి, అంజయ్య, వీరభద్రి, శ్రీను, విజయ, నాగమణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



వాహనదారులకు సూచనలు చేస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్

కోదాడరూరల్ : వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్ సూచించారు. మంగళవారం కోదాడ పట్టణంలోని బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద లైట్‌మోటార్ అసోసియేషన్ సభ్యులు, ఆటోడ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించి మాట్లాడారు. వాహనాల డ్రైవర్లకు లైసెన్స్‌లు తప్పనిసరిగా ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని అన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయొద్దని తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. కార్యక్రమలో ఏఎస్‌ఐ వెంకటేశ్వర్లు, ఎరగాని రామయ్య, డ్రైవర్లు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

మఠంపల్లి : జిల్లా ఎస్పీ సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాల మేరకు మఠంపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మంగళవారం పోలీస్ కళాజాతా బృందం స్థానిక పోలీసులతో కలిసి సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఎస్‌ఐ ఆనంద్‌నాయక్ మాట్లాడారు. గంజాయి, డ్రగ్స్‌తో జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. ప్రతిఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కోరారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ గోవిందు, కానిస్టేబుల్ రవీందర్, హోంగార్డు శోభన్, కళాజాత బృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, కళాకారులు గోపి, గురులింగం, క్రిష్ణచారి, నాగార్జున, తదితరులు ఉన్నారు.

విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యనభ్యసించాలి

మునగాల : ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండే విద్యార్థినులు క్రమశిక్షణతో విద్యనభ్యసించి భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు సూచించారు. మంగళవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని వారు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో రికార్డులు, నిత్యావసర సరుకుల నిల్వలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించారు. వారి వెంట వసతిగృహం వార్డెన్ పద్మ ఉన్నారు.

పేరెల్లి ఈదయ్యకు నివాళి

మోతె : సీపీఎం సీనియర్ నాయకుడు పేరెల్లి ఈదయ్య మృతి పార్టీకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మట్టిపెల్లి సైదులు అన్నారు. మోతె మండలంలోని బుర్కచర్ల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన ఈదయ్య మృతదేహాన్ని మంగళవారం ఆయన సందర్శించి ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి మలుకూరు గోపాల్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి కొండ వెంకన్న, మండల కమిటీ సభ్యులు కొక్కిరేణి సత్యనారాయణ, కొండ రాములు, వాడగల్ల సామ్రాజ్యం, రామ్మూర్తి, అచ్చాలు, సాలమ్మ, ఈదయ్య, జగ్గయ్య, కృష్ణ ఉన్నారు.

'డబుల్' ఇళ్లకు వెళ్లేదెలా..



చిలుకూరు : మండలంలోని పోలేనిగూడెంలో గల డబుల్ బెడ్ రూం ఇళ్లలోకి వెళ్లే ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది. చినుకు పడితే చిత్తడిగా మారుతోంది. దీంతో డబుల్ బెడ్ రూం ఇళ్లలో నివసించే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వివిధ పనుల నిమిత్తం బురదమయమైన రోడ్డులో ఎలా వెళ్లాలని ప్రశ్నిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పోలేనిగూడెం రోడ్డు నుంచి డబుల్ బెడ్ రూం ఇళ్లలోకి వెళ్లే ప్రధాన రహదారిలోనైనా సీసీ రోడ్డు నిర్మించాలని కోరుతున్నారు.

కాలువ కాదు.. రోడ్డే



మోతె : మండల కేంద్రంలో జాతీయ రహదారి పక్కన పశువైద్యశాలకు వెళ్లే దారిలో సీసీ రోడ్డుపై వర్షపు నీరు నిలుస్తోంది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అయితే సీసీ రోడ్డు నిర్మాణంలో కాంట్రాక్టర్ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డు పగిలి నీరు నిలుస్తోందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో దోమలు వ్యాప్తి చెంది విషజ్వరాలు వ్యాప్తి చెందుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నీరు నిల్వకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

విద్యారంగానికి సోమయ్య సేవలు మరువలేనివి



వీడ్కోలు సభలో మాట్లాడుతున్న ఇంటర్మీడియట్ విద్యా జేఏసీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి

నడిగూడెం : రిటైర్డు ప్రిన్సిపాల్ మన్నె సోమయ్య విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని ఇంటర్మీడియట్ విద్యా జేఏసీ చైర్మన్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి మండల కేంద్రంలోని కొల్లు లక్ష్మీనరసింహ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తించి ఇటీవల పదవీ విరమణ చేసిన మన్నె సోమయ్య వీడ్కోలు సభను మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సభకు మధుసుదన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం మన్నె సోమయ్య దంపతులను ఆయన శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు కుమార్, రేపాల శ్రీనివాస్, యాదయ్య, లక్ష్మయ్య, ప్రసాద్, విశ్రాంత ప్రధానాచార్యులు రత్నాకర్‌రావు, రుద్రంగి రవి, గోపాలకృష్ణ, పాపిరెడ్డి, మల్లారెడ్డి, జూనియర్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు 'చలో అసెంబ్లీ'

హుజూర్‌నగర్ : విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం బుధవారం నిర్వహించ తలపెట్టిన చలో అసెంబ్లీని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి చందర్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. బడ్జెట్ ప్రతిపాదనలను సవరణ చేసి విద్యారంగానికి కనీసం 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న ఫీజు రియింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్‌లను విడుదల చేయాలని తెలిపారు.

ఘనంగా సామూహిక పుట్టినరోజు వేడుకలు



సన్మానం పొందిన రిటైర్డు ఉద్యోగులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ప్రభుత్వ పెన్షనర్ల భవనంలో మంగళవారం విశ్రాంత ఉద్యోగుల సామూహిక పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జూలై నెలలో పుట్టిన రిటైర్డు ఉద్యోగులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నాయకులు అంకతి అప్పయ్య, చెన్నా సోమయ్య, దేవదానం, మోహినుద్దీన్, చంద్రశేఖర్, ఎంఎస్‌ఎన్ రాజు, రఘునాథ్, మధుసూదన్, లక్ష్మయ్య, ధర్మారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు అప్పగింత



బాధితులకు ఫోన్లు అప్పగిస్తున్న ఎస్‌ఐ రవీందర్‌నాయక్

నేరేడుచర్ల: ఇద్దరు వ్యక్తులు పోగొట్టుకున్న సెల్‌ఫోన్లను వెతికి మంగళవారం బాధితులకు అప్పగించినట్లు నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్ తెలిపారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా సెల్‌ఫోన్లను కనిపెట్టినట్లు ఆయన పేర్కొన్నారు.

తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఏజీపీ సంపెట సుధాకర్‌గౌడ్

కోదాడరూరల్ : తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని కోదాడ కోర్టు ఏజీపీ సంపెట సుధాకర్‌గౌడ్ అన్నారు. సుధాకర్ ఏజీపీగా నియమితులైన సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణ పరిధిలోని కొమరబండలో జైభీమ్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువత సామాజిక సేవ చేయడం ఆదర్శనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. అనంతరం సుధాకర్‌ను జైభీమ్ యూత్ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో మత్స్య సొసైటీ వైస్ చైర్మన్ ముత్తయ్య, యూత్ అధ్యక్షుడు నిఖిల్, నవీన్, ఉషన్, గోపి, సచిన్, అనిల్, ఆనంద్, అరవింద్, చరణ్, లక్ష్మణ్, రాము, సిద్దు, రాకేష్ తదితరులు ఉన్నారు.

ఆయకట్టుకు సాగు నీటిని విడుదల చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి

హుజూర్‌నగర్ : నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు వరద నీరు వస్తున్నందున ఆయకట్టుకు వెంటనే సాగు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు పల్లె వెంకటరెడ్డి కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లోని సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన ఆ సంఘం కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సాగర్ ఎడమ కాలువ పరిధిలోని రైతాంగం పూర్తిగా సాగర్ నీటిపై ఆధారపడి వ్యవసాయం చేస్తారని, గత కొన్ని సీజన్లుగా సాగర్ నీరు సరిగా రాకపోవటంతో బావులు, బోర్లు తీసుకొని అష్టకష్టాలు పడి పంటలు పండిస్తున్నారని అన్నారు. రైతాంగం బాధను దృష్టిలో ఉంచుకొని నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి సాగునీటి విడుదలపై ప్రకటన చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో నాయకులు దుగ్గి బ్రహ్మం, పాశం వెంకటనారాయణ, పి.హుసేన్, రేపాకుల మురళి, పి.వీరబాబు, పి.వెంకటరెడ్డి, జె.వెంకటేశ్వర్లు తదతరులు పాల్గొన్నారు.

ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

మునగాల : నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుంచి ఎడమ కాలువకు సాగు నీటిని విడుదల చేసి ఆయకట్టు రైతాంగాన్ని ఆదుకోవాలని బీఆర్‌ఎస్ మండల నాయకుడు ఉడుం కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. అర్హులైన రైతాంగానికి రుణమాఫీ అమలు చేయాలని కోరారు.

రెండో విడత రుణమాఫీపై సంబరాలు



మునగాల : వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న అధికారులు, రైతులు

చిలుకూరు : ప్రభుత్వం రెండో విడత రుణమాఫీ నిధులు విడుదల చేయడంపట్ల మంగళవారం చిలుకూరులోని రైతు వేదికలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్‌ను వీక్షించారు. ఆర్డీఓ సూర్యానారాయణ పాల్గొని మాట్లాడారు. అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణమాఫీ డబ్బులు జమ అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష, రైతులు పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : రెండవ విడత రుణమాఫీ సందర్భంగా మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కోదాడ ఆర్డీఓ సూర్యానారాయణ, ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్, తహసీల్దార్ వి.ఆంజనేయులు, మండల ఏఈ ఓ ఏ.ఉప్పయ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలి

మోతె : ప్రభుత్వం అందించే రైతు రుణమాఫీని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ సంఘమిత్ర అన్నారు. మంగళవారం మోతె మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ విడత లక్షన్నర రూపాయల రైతు రుణమాఫీ సందర్భంగా ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులతో కలిసి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీడీఓ హరిసింగ్‌నాయక్, ఏఈఓలు, రైతులు పాల్గొన్నారు.

చిలుకూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం

చిలుకూరు : చిలుకూరును వంద శాతం బహిరంగ మల, మూత్ర రహిత (ఓడీఎఫ్) గ్రామంగా మార్చి జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఎంపీడీఓ గిరిబాబు అన్నారు. మంగళవారం చిలుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. గ్రామంలో ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి, ఇంకుడు గుంత ఉండాలన్నారు. పారిశుద్ధ్యం మెరుగుకు కృషి చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దొడ్డా నారాయణరావు, గ్రామ కార్యదర్శి షరీఫ్‌వుద్దీన్, ధర్మయ్యగౌడ్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

నేరేడుచర్ల : హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని సీపీఐ (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఆయన నేరేడుచర్లలోని పద్మావతినగర్‌లో ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రోడ్లు, పరిశ్రమలు, కాలుష్యం, నిరుద్యోగులు, డ్రైయినేజీలు తదితర సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరారు. ఆయన వెంట పార్టీ డివిజన్ కన్వీనర్ పల్లయ్య, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హుస్సేన్, నాయకులు వాస కరుణాకర్, రజాక్, షాకీర్, రాములు, దేవయ్య, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటీ ఎన్నిక



నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు

నడిగూడెం : మండలంలోని వల్లాపురంలో గల సియోను ప్రార్థన మందిరంలో పాస్టర్స్ మండల ఫెలోషిప్ నూతన కమిటీని పాస్టర్స్ ఫెలోషిప్ కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు బిషప్, డాక్టర్ జె.సుదర్శనం, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవ.కె.జోసఫ్, కోర్ కమిటీ చైర్మన్ రెవ.డాక్టర్ కె.శ్రావణ్‌కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా బి.గాబ్రియేల్, ప్రధాన కార్యదర్శిగా వై.ప్రకాష్, కోశాధికారిగా జాన్ మార్క్, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, జాయింట్ సెక్రటరీగా బి.సామ్యూల్, గౌరవ అధ్యక్షుడిగా సీహెచ్.రాణి, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా లాజర్, ఆర్.ప్రేమ్‌సాగర్, కోఆర్డినేటర్‌గా రాము పీటర్‌లను ఎన్నుకున్నారు.

ప్రభుత్వ భూమిని కాపాడాలి



పెదవీడు రెవెన్యూ పరిధిలో ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వ భూమి

మఠంపల్లి : మండలంలోని పెదవీడు రెవెన్యూ పరిధిలో అమరేశ్వరి సిమెంట్స్ పరిశ్రమ ఎదురుగా గల సర్వే నంబర్ 540లోని సుమారు 46 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని, అధికారులు స్పందించి ప్రభుత్వ భూమిని కాపాడాలని ఎమ్మార్పీఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిలక దేవభిక్షం మాదిగ కోరారు. మంగళవారం ఆయన ఆక్రమణకు గురవుతున్న భూమిని ఆయన పరిశీలించి అనంతరం విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై గతంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడంతో అధికారులు తాత్కాలికంగా బోర్డులు ఏర్పాటు చేశారని తెలిపారు. అయినప్పటికీ ఆక్రమణదారులు రెచ్చిపోతూ ఆ భూమిలో కట్టడాలు చేపడుతున్నారని పేర్కొన్నారు. కావున అధికారులు తక్షణమే అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

కోదాడరూరల్ : ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయుడు కేలిరెడ్డి రామిరెడ్డి అన్నారు. వనమహోత్సవం సందర్భంగా మంగళవారం కోదాడ పట్టణంలోని శ్రీమన్నారాయణ కాలనీలో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్ వీరయ్య, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులు ఉన్నారు.

అనాథ ఆశ్రమంలో అన్నదానం

హుజూర్‌నగర్ : గరిడేపల్లి ఎంఈఓ చత్రునాయక్ మనవడు ప్రద్యుమ్నరాం అన్నప్రాసన సందర్భంగా పట్టణంలోని జిప్సీ అనాథ ఆశ్రమంలోని అనాథ పిల్లలకు మంగళవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో బాబు తల్లిదండ్రులు, బంధువులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల ముందస్తు అరెస్టు అక్రమం



మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న పంచాయతీ కార్మికులు

మునగాల : రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ సంఘం) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు వెళ్లకుండా పంచాయతీ కార్మికులను ముందస్తుగా అరెస్టులు చేయించడం అక్రమమని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు బచ్చలకూరి స్వరాజ్యం అన్నారు. మంగళవారం హైదరాబాద్‌కు తరలివెళ్తున్న నాయకులను మునగాల మండల కేంద్రంలో పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులు, నాయకులు పోలీస్ స్టేషన్‌లో నిరసన తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ మండల శాఖ అధ్యక్షుడు ఎల్.నాగార్జున, నాయకులు దార రవి, సీహెచ్.వెంకటేష్, రాజేష్, రేణుక, ఉదయమ్మ, నాగలక్ష్మి, భిక్షం, దుర్గయ్య పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అరెస్టు సరైంది కాదు

గరిడేపల్లి : తమ సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్ వెళ్తున్న జీపీ కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం సరైనది కాదని సీఐటీయూ జిల్లా నాయకుడు యాకూబ్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీసులు కార్మికులను అరెస్టు చేయగా, వారు నిరసన తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో జీపీ వర్కర్స్ అధ్యక్షుడు కొండ సైదులు, సీనియర్ బిల్ కలెక్టర్ గోపగాని సత్యం, యూనియన్ ప్రధాన కార్యదర్శి, బిల్ కలెక్టర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులను ఖండించాలి

హుజూర్‌నగర్ : గ్రామ పంచాయతీ కార్మికుల అక్రమ అరెస్టులను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను కోరారు. మంగళవారం హుజూర్‌నగర్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తమ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర రాజధానికి బయలుదేరిన కార్మికులను చిట్యాల పోలీసులు అరెస్టు చేయడం సరికాదన్నారు. కార్మికులని బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మఠంపల్లి : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయితీ కార్మికుల వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధ సంఘం) ఇచ్చిన పిలుపు మేరకు చలో హైదరాబాద్‌కు సిద్ధమైన గ్రామ పంచాయతీ కార్మికులను స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా వారు స్థానిక పోలీస్ స్టేషన్‌లో నిరసన వ్యక్తం చేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రసమియా మాట్లాడుతూ.. తమ సమస్యలు పరిష్కరించాలని పారిశుద్ధ్య కార్మికులు మాట్లాడుతూ న్యాయబద్ధంగా చేస్తున్న పోరాటాన్ని ప్రభుత్వం నిరంకుశంగా అణచివేయాలనుకోవడం సరికాదన్నారు. సంఘం నాయకులు సామేలు, చార్లెస్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

పంచాయతీ కార్మికుల అరెస్టుపై ఖండన

మోతె : ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన పంచాయతీ కార్మికులను మంగళవారం అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నట్లు సీఐటీయూ మండల కన్వీనర్ దోసపాటి శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోతె మండలం కేంద్రంలో అరెస్ట్ చేసిన పారిశుద్ధ్య కార్మికుల యూనియన్ జిల్లా నాయకులు చిట్యాల రవించంద్ర, బొమ్మగాని వెంకటేష్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

నడిగూడెం : తమ సమస్యలు పరిష్కరించాలని నిర్వహించ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా గ్రామ పంచాయతీ కార్మికులను మంగళవారం నడిగూడెంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో సీపీఎం మండల అధ్యక్షుడు బెల్లంకొండ సత్యనారాయణ, సీఐటీయూ నాయకులు నాగరాజు, వెంకన్న, మధుసుదన్, నాయకులు కమలాకర్, అనిల్, రామకృష్ణ, వెంకన్న, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాది కోటిరెడ్డి మృతి తీరని లోటు



కోటిరెడ్డి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం గ్రామానికి చెందిన న్యాయవాది, హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ సభ్యుడు ముడెం కోటిరెడ్డి మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. ఆయన మృతదేహాన్ని హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు సాముల రాంరెడ్డి, జక్కుల వీరయ్యలు పలువురు న్యాయవాదులతో కలిసి సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ కోటిరెడ్డి మృతి బార్ అసోసియేషన్‌కు తీరని లోటని అన్నారు. కోటిరెడ్డి కుటుంబానికి అండంగా ఉంటామన్నారు. కాగా, న్యాయవాది కోటిరెడ్డి మృతికి సూచికగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు జక్కుల నాగేశ్వరరావు, కోశాధికారి బానోతు సురేష్, లైబ్రరీ సెక్రటరీ చిత్రం విశ్వనాథ్, న్యాయవాదులు రవికుమార్, యాదగిరి, కె.సురేష్, శ్రీనివాస్, సీహెచ్.యాదగిరి, నారాయణరెడ్డి, శ్రీనివాసరెడ్డి, అంజయ్య, గోపీనాథ్ తదితరులు ఉన్నారు.

ఎస్‌ఐ ప్రవీణ్‌కుమార్‌కు సన్మానం



ఎస్‌ఐని సన్మానిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

మునగాల : మునగాల నూతన ఎస్‌ఐ బి.ప్రవీణ్‌కుమార్‌ను మంగళవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు బచ్చు అశోక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, ఐఎన్‌టీయూసీ జిల్లా నాయకులు కాసర్ల బోస్, మండల నాయకులు నల్లపాటి శ్రీనివాస్, కాసర్ల కోటేశ్వరరావు, ఉప్పల జానకిరెడ్డి, శెట్టి గిరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జిల్లేపల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

క్షేత్రపాలకుడికి ఘనంగా ఆకుపూజ



ఆకుపూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆంజనేయస్వామికి మంగళవారం ఘనంగా ఆకుపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళాశాసనం, ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకుపూజ, గంధ సింధూరం, మన్యసూక్త పారాయణం, శ్రీరామ, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి, అలంకరణ, తీర్థప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ ఎంపీ లక్ష్మణరావు, అర్చకులు ముడుంబై హరీష్‌కుమార్‌చార్యులు, ఆలయ సిబ్బంది యరగాని కిరణ్‌గౌడ్, రమేష్, భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ పట్టణ పరిధిలోని వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో కొలువై ఉన్న అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా దాతలు కొల్లు వీరయ్య, పద్మావతి, సీతారామయ్య, దేవి, మానసలతో పాటు నెలవారి దాతలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు జూకురి అంజయ్య, కోట తిరపయ్య, దేవరశెట్టి హనుమంతరావు, కృష్ణమూర్తి, సత్యం, చారి, వంశీకృష్ణ తదితరులు ఉన్నారు.

సీతమ్మకు నివాళి



నివాళులర్పిస్తున్న వరప్రసాద్‌రెడ్డి, తదితరులు

కోదాడరూరల్ : మండలంలోని గుడిబండకు చెందిన స్వతంత్ర్య సమరయోధుడు చిన్నభిక్షారెడ్డి సతీమణి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాసరెడ్డి మాతృమూర్తి సీతమ్మ(88) అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం ఆమె మృతదేహాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూమాటి వరప్రసాద్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎండి.రఫీ, పులి రాజారావు, హసన్‌అలీ, ప్రసాద్‌రెడ్డి, ఎరగాని నాగేషుగౌడ్, నరేందర్‌నాయుడు, జహీర్ తదితరులు ఉన్నారు.